వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 26 ఫిబ్రవరి 2023

తూనికలు, కొలతలు శాఖ అధికారుల తనిఖీలు

పీలేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః

వేయింగ్ మిషన్, రాళ్లను పరిశీలిస్తున్న అధికారులు

పట్టణంలోని వర్తకులు ఉపయోగిస్తున్న వెయింగ్ మిషన్‌లు తూకం రాళ్లను శనివారం తూనికల కొలతల శాఖ అధికారులు తనిఖీచేశారు. ఈసందర్భంగా ఇన్స్‌పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ వ్యాపార ప్రదేశాల్లో ప్రజలకు ఖచ్చితమైన తూకం అందించాలన్న లక్ష్యంతో తమ శాఖ ఆధ్వర్యంలో వేయింగ్ మిషన్‌లు, తూకం రాళ్లను పరిశీలిస్తున్నామన్నారను. తొలి విడతగా ప్రస్తుతం వాడుకలో ఉన్న వేయింగ్ మిషన్, రాల్లను తమ శాఖ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదా అని పరిశీలిస్తున్నామన్నారు. తక్కువ, ఎక్కువ ఉంటే సరిచేస్తామని తమ వద్ద సరిదిద్దుకోని వారిపై భవిష్యత్తులో దాడులు నిర్వహించి జరిమానాలు విధిస్తామన్నారు. పట్టణంలోని 60 దుకాణాల్లో వాడకంలో ఉన్న వాటిని పరిశీలించారు. ఈ కార్య క్రమంలో ఆశాఖ సిబ్బంది బాషా, ఈశ్వరమోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్‌కు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

రామాపురం .ఫిబ్రవరి25 ప్రభాతవార్త

మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ బి.రాచపల్లికు చెందిన పీలం రాజా (30) శనివారం ఫా ్యన్‌కు ఉరి వేసుకుని మరణిం చినట్లు పోలీస్‌లు తెలిపారు. పోలీస్‌ల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... రాజా ప్రతి రోజు బేల్దారి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. కుటుంబ కలహాల సమస్య కారణంగా తనభార్య గొడవపడి తనతో సంసారానికి రాలేదని మనస్థాపానికి గురై తన ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మరణించినట్లు పోలీస్‌లు తెలిపారు. విషయం తెలుసుకున్న రామాపురం పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పరీక్ష నిమిత్తమై లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

-ధనార్జనే ధ్యేయంగా కొందరు వ్యాపారులు -ప్రేక్షక పాత్ర వహిస్తున్న ఆహార సలహా కమిటీలు

రాయచోటి .ఫిబ్రవరి25 ప్రభాతవార్త

కల్తీకి కాదేది అనర్హం అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. నిత్యం ఇళ్లలో వినియోగించే తినుబండారాలును సైతం కల్తీ చేసి మోసాలకు పాల్పడుతున్నారు. ఇవేమి తెలియని వినియోగదారులు రుచి మాటున రసాయనాలును తిని క్యాన్సర్, అల్సర్, తదితర ప్రా ణాంతక రోగాలకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో హోటళ్లు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు సంస్కృతి పెరిగిపోయింది. అన్న మయ్య జిల్లాలో రుచి మాటున ఆకలిగొన్న జనం ఆరోగ్యాన్ని గుల్ల చేస్తున్నారు. ఇందులో సూపర్ మార్కెట్ నుంచి మాంసం విక్రయిం చే హోటళ్ల వరకు అన్నింట్లో విష పూరిత రసాయనాలు వినియోగి స్తున్నట్లు పలు సంస్థలు తెలియజేస్తున్నాయి. తినుబండారాలు పాడ వకుండా మిథైల్, పారాబిన్, ప్రాఫిల్, బూటిల్, పారాబెల్, వంటి రసాయనాలను వినియోగిస్తున్నారు. బియ్యం పిండికి రంగు కలిపితే అది పసుపు, పాలపొడిలో నీళ్లు కలిపితే చిక్కటి పాలు, అరటి కాడ గుజ్జుతో అల్లం వెల్లుల్లి పేస్టు, రసాయనాలు రుద్దితే నిగనిగలాడే పం డ్లు, నాణ్యతలేని నూనెతో బిర్యాని, నూడిల్స్, నాన్ వెజ్ వేపుళ్లు కల్తీ కలర్ పూసుకున్న తినుబండారాలను లొట్టలేసుకుంటూ తిం టున్న జనం ప్రాణాలు గాలిలో కలిసు్తన్నాయి. మెరిసేదంతా బంగా రం కాదన్నట్లు ఆకర్షణ ఏమైనా ప్యాకింగ్ లతో కాదేది కల్తీ అనర్హం అన్నట్లు కల్తీ వస్తువులు మార్కెట్‌లను ముంచెత్తుతున్నాయి. మరి కొంత మంది అయితే మాంసం విక్రయాలు చేసే వారితో బేరం కుదుర్చుకుని రోగముతో చనిపోయిన, గాయాలపాలైన వాటిని సైతం తక్కువ ధరకు తీసుకుని వంటకాలు చేస్తున్నారు. పలువురు హోటల్ నిర్వాహకులు వ్యాపారులు తక్కువ థరకు వస్తుందని కల్తీ పదార్థాలను వంటలు చేసి ప్రజలకు అంటగడుతున్నారు.

కల్తీలతో క్యాన్సర్.....

రుచి, శుచి, సువాసన కోసం వీటిని వినియోగించినా వీటిని తిన్న వినియోగదారులు తమకు తెలియకుండానే అనారోగ్యం పాల వుతున్నారు. ముఖ్యంగా కాన్సర్, గ్యాస్ట్రబుల్, నోటి క్యాన్సర్, అల్సర్ వంటి వ్యాధులకు గురవతున్నారు. బేకరీ ఫాస్ట్ ఫుడ్ ఇతర తినుబండారాలు తినే ముందు వాటిలో వినియోగిస్తున్న రసాయనాలను గుర్తించాల్సిన అవసరం ఉంది అంతేకాదు వాటిని తయారు చేస్తున్న సంస్థలు ఏ తినుబండారాలలో ఏ పదార్థాలను ఎంత మోతాదులో వినియోగిస్తున్నారు వాటి కాలపరిమితి ఏమి, ఏ పదార్థం ఎంత చెడు చేస్తుంది అన్న విషయాలను కచ్చితంగా ఆయా తినుబండారాల సంబందిత లేబుల్‌పై ముద్రించాల్సి ఉంది. కొన్ని హోటల్స్‌లో తినుబండారాలను ఫ్రిడ్జ్‌లో నిల్వ చేస్తూ మరుసటి దినం కూడా వాటిని వేడి చేసి ఇచ్చేసి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఫుడ్ ఇన్స్పెక్టర్‌లు దాడుల్లో పలు సంస్థల బాగోతం వెలుగు చూసి వీటిలో కొన్ని బార్లు మద్యం దుకాణాల్లో రెండు మూడు రోజులుగా నిల్వ ఉంచిన మాంసాహారం మందుబాబులకు మత్తులో అంటగడుతున్నట్లు తెలుస్తోంది. వీటికి రంగు వాసన రుచి కోసం కొన్ని రసాయన పదార్థాలు కలిపి మందుబాబుల ఆరోగ్యాన్ని మరింత చెడగొడుతున్నట్లు తెలుస్తోంది. వీటిని విక్రయిస్తున్న వ్యాపారులు మాత్రం లక్షలకు పడగలెత్తుతున్నారు.

పట్టించుకోని అధికారులు.....

తినుబండారాలలో కల్తీ నిరోధకం కోసం జిల్లాలో ప్రత్యేక ప్రభుత్వ శాఖలు పని చేస్తున్నాయి. అయితే ఆయా శాఖలు ఏనాడు తమ పని చేసింది లేదు. కేవలం ఆదాయ మార్గాలు వచ్చే వాటిపైనే వేరు దృష్టి సారిస్తున్నారు తప్ప ప్రజారోగ్యాన్ని విషతుల్యం చేస్తున్న కల్తీలు నిరోధించడలో కృషి చేయడం లేదు. అధికారులు అక్రమ ధనార్జన ధ్యేయంగా పెట్టుకున్న కొందరు వ్యాపారులు ప్రజలు తినే ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్నారు. ఈ అంశంపై ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారులను ప్రశ్నిస్తే తమకు ఆహార కల్తీలపై పిర్యాదులు అందలేదని పిర్యాదులు అందితే చర్యలు తీసుకుంటామని తరహాలో వీరు వ్యవహరిస్తున్నారు. మరోక శాఖ మాత్రం ఇందులో తమకు సంబందం లేనట్టుగా వ్యవహరిస్తుంది. ఏదిఏమైనా ఆయా శాఖ అధికారులకు ఆహార కల్తీ నిరోధంలో

చిత్తశుద్ధి లేకపోవడంతో ప్రజలు వీటిని తమ ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుంటున్నారు.

తనిఖీలు లేవు.... నమూనా సేకరణ లేదు.....

ఫుడ్ ఇన్స్పెక్టర్‌లు తనిఖీలు చేపట్టి రాండంగా నమూనాలు తీయాలి. టీ పొడి నుంచి పాల వరకు ఇలా ప్రతి ఒక్క దానిపై నాణ్యత ప్రమాణాలను పరిశీలించిడం తనిఖీలు చేయడం చేపట్టాలి. ఈ క్రమంలో నెలకు కనీసం 12 నమూనాలు తీసి ఎఫ్ఎస్ఎల్ కు పంపిచాల్సి ఉంటుంది. అక్కడ నుంచి వచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో ఇలాంటి చర్యలు ఎక్కడా కనిపించడం లేదు. పిర్యాదులో వెల్లువెత్తిన సమయంలో మినహా అధికారులు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఆడప దడపా నమూనాలు సేకరించిన వాటి ఫలితాలు వచ్చే సరికి కేసు నీరుగారి పోతుంది.

ఆహార సలహా సంఘాల ఊసేది?

వినియోగదారులను మోసాల బారి నుంచి రక్షిస్తూ వారిలో చైతన్య నింపేందుకు ఏర్పాటు చేసిన ఆహార సలహా సంఘాలు నిర్వీర్యం అయ్యాయి. ఈ సంఘాల సభ్యులు కల్తీలు మోసాలు అరికట్టేందుకు మూడు నెలలకోసారి అధికారులతో సమావేశమై తగిన చర్యలు తీసుకోవాలి. అధికారులు నిఘా కొరవడి వీటి ఏర్పాటును సైతం పట్టించుకోకపోవడం వ్యాపారులాడింది ఆట పాడిందే పాటగా మారింది.

నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం .ఫిబ్రవరి25 ప్రభాతవార్త



పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్లని వారికి ఎప్పు డూ అందుబాటులో ఉండి అండగా ఉంటానని వారి నష్టాలు తీర్చడమే ప్రధాన ఉద్దేశంగా పోరాడుతానని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రామాపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపిపి జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సచివాలయ వాలంటీర్‌ల కన్వీనర్‌లు, గృహసారధులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం దేశం గర్వపడే విధంగా ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన ్‌రెడ్డి ఆశయాలను ప్రజల చెంతకు తీసుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. జగన్ ఆశయాలను ప్రజల చెం తకు తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అని ముద్రించిన కరపత్రాలతో గత ప్రభుత్వంలో చంద్రబాబు ఏమి చేశాడో మన జగనన్న ఏమి చేశాడో ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికల హామీల అమలులో సిఎం జగన్ దేశంలోనే ఆదర్శంగా నిలిచార న్నారు. ఎన్నికల సమయంలో రెండు పేజీల మ్యానిఫెస్టో పెట్టి అధికారంలోకి వచ్చిన మూడన్నరేళ్ల పాలన కాలంలో 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత జగన్‌కు దక్కు తుం దన్నారు. డ్వాక్రా రుణాలు, బంగారు రుణాలను బేషరతుగా మాఫీ చేస్తామని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి రాగానే చెప్పిన హామీలను అమలు పరచక ప్రజలను మోస గించారన్నారు. ప్రజలలో విశ్వాసం ఉంటే చంద్రబాబు, పవ న్ కళ్యాణ్‌లు ఎందుకు ఒంటరిగా పోటీ చేయడం లేదని శ్రీకాంత్‌రెడ్డి ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ పెట్టి రెండవ ప్రయత్నంలో అదికారంలోకి వచ్చారన్నారు. ఇప్పుడు జరగనున్న ఎన్నికలు ధర్మానికి అధర్మానికి జరుగుచున్నాయ న్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో 108, 104, ఆరోగ్యశ్రీ, ఫీజురియంబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ వంటి పథకాలు అందాయని, జగన్ పాలనలో అమ్మఒడి, విద్యా దీవెన, నాడు నేడు ద్వారా పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి, జగనన్న కాలనీలు, గ్రామ సచివాలయంలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్‌లు నిర్మాణాలతో గ్రామాల రూపురేకలు మారుతున్నాయ న్నారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథ కాలు అందడం జరిగిందన్నారు. కులాలు మతాలు పార్టీలు, వర్గాలు చూడడం లేదన్నారు. ఎంతో వెనుకబడిన రాయ చోటిని జిల్లా కేంద్రం చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కు తుందన్నారు. జగన్ పాలనలో బడుగు బలహీన, మైనార్టీల, పేదలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఇప్పుడు జరుగుచున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో 11 మంది బీసీలకు సీట్లు ఇవ్వడం చారిత్రాత్మక మన్నారు. వడ్డెరలకు రెండు సీట్లు ఇచ్చారన్నారు. 53 కార్పోరేషన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జెడ్‌పి మాజీ వైస్ చైర్మన దేవనాథరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు తన వృద్ధాప్యంలో ఉనికిని కాపాడుకునేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. చంద్రబా బు చేసు్తన్న దుష్ప్రచారాలను తిప్పికొడుతూ 2024 ఎన్ని కలలో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, మండల కన్వీనర్ జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, మాజీ రెస్కో చైర్మన్ కృష్ణారెడ్డి, జడ్పిటిసి సభ్యుడు రమణ, అన్నమయ్య జిల్లా ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్, రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రటరీ వెంకటసుబ్బారెడ్డి, రేకం నారాయణ, మురళీధర్‌రెడ్డి, వెంకటరెడ్డి, పెద్దరెడ్డి, తది తరులు ప్రసంగించారు. ఈ కార య్రమానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటి సభ్యులు, వాలంటీర్‌లు, గృహ సారధులు, ప్రజలు హాజరయ్యారు.

పేదరికంతో బాధపడుతున్న టిబి పేషెంట్‌లను దత్తత తీసుకోవాలి

-హైరిస్క్ గర్భిణీలపై ప్రత్యేక దృష్టి పెట్టండి -నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
-క్రమం తప్పకుండా బాలికల హాస్టల్స్‌ను విజిట్ చేసి స్క్రీనింగ్ చేయండి
-వైద్యశాఖ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

రాయచోటి .ఫిబ్రవరి25 ప్రభాతవార్త

పేదరికంతో బాధపడుతున్న టిబి పేషేంట్‌లను దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పిలుపునిచ్చారు. శనివారం స్పందన హాల్లో వైద్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద క్షయ రోగులకు పౌష్టికాహారం అందించడానికి దాతలు స్వ చ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రజా ప్రతినిధులు కలిసి టిబి పేషంట్‌లను దత్తత తీసుకునేలా అవగాహన కల్పించాల న్నారు. టిబి రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నా సదుద్దేశ్యంతో నిర్దారిత టిబి పేషెంట్ ల సమ్మ తితో స్వచ్ఛంద స ంస్థలను, సేవాగుణము కలవారు మం దులు వాడుచున్న టిబి పేషెంటగ్‌లకు 6 నెలల లేదా ఒక సంవత్సరం పాటు మరింత మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టిబి పేషెంట్‌లను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. హైరిస్ 3 ప్రెగ్నెన్సీ పేషెంట్‌ల ట్రాన్స్పోర్ట్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నాలుగు వారాల ముందుగానే బర్త్ ప్లానింగ్ చేయించాలన్నారు. సంక్షేమ వసతి గృహాలలో వైద్య అధికారులు విజిట్ చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న వైద్య సిబ్బంది తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరు వేయాలని తెలిపారు. వైద్యులు, వైద్య సిబ్బంది విధిగా సమయానికి విధులకు హాజరుకావాలని ఆదేశించారు. ఎన్‌సిడి సర్వే పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు.

రాజంపేట డివిజన్‌లో కరెంటు బకాయిలు రూ.172 కోట్లు

ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల కోసం అధనంగా 11 ట్రాన్స్‌ఫార్మర్‌లు
బాలపల్లె, గొబ్బూరివారిపల్లె, రెడ్డివారిపల్లెలో సబ్‌స్టేషన్ల నిర్మాణం
విద్యుత్తు అంతరాయం వస్తే 1912కు ఫోన్‌చేస్తే వెంటనే పరిష్కారం
జగనన్న కాలనిల్లో లబ్దిదారులకు ఉచితంగా విద్యుత్తు కనెక్షన్‌లు
'వార్త'తో రాజంపేట డివిజనల్ ఇంజనీర్ రామచల్ల చంద్రశేఖర్‌రెడ్డి

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ట్రాన్స్‌కో డిఇ రాచమల్ల చంద్రశేఖర్‌రెడ్డి

రాజంపేట డివిజన్‌లో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ట్రాన్స్‌కోకు 172.65 కోట్ల రూపాయల బకాయిలు ఉన్నట్లు రాజంపేట డివిజనల్ ఇంజనీరు రాచమల్ల చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం తన కార్యాలయంలో 'వార్త'తో మాట్లాడుతూ రాజం పేట, పుల్లంపేట, ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు, చిట్వేలి, పెనగలూరు, నందలూరు, ఒంటిమిట్ట, సిద్దవటం మండలాల్లో బకాయిల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 7.27 కోట్లు ప్రైవేటు రంగంలో బకాయిలు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతిలు తదితర వాటికి సంబంధించి 165.53 కోట్లు బకాయిలు ఉన్నట్లు వివరించారు. ఎప్పటికప్పుడు బకాయిల వసూళ్ల కోసం పూర్తిస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు వ్యవసాయానికి 9 గంటలు విద్యుత్తు సరఫరా ఇస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం వేసవి ప్రారంభమైన నేపథ్యంలో పగలు 7 గంటలు, రాత్రి 2 గంటలు సరఫరా చేస్తున్నామన్నారు. రైతులకు వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్‌లు ఎక్కువ పెండింగ్ లేవన్నారు. జనవరి నెలాఖరు వరకు 39 సర్వీసులు మాత్రమే ఇవ్వాలన్నారు. రైతుల నుంచి 10 హెచ్‌పి విద్యుత్తు కనెక్షన్ కోసం 10600 వ సూలు చేస్తున్నామన్నారు. రైల్వేకోడూరు సబ్‌డివిజన్‌లో సుమారు 6 కోట్ల వ్య యంతో 3 సబ్‌స్టేషన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రైల్వేకోడూరు మం డలంలోని బాలపల్లె, రెడ్డివారిపల్లె, ఓబులవారిపల్లె మండలంలోని గొబ్బూరు వారిపల్లెల్లో ఈ సబ్‌స్టేషన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సబ్‌స్టే షన్‌ల పనుల్లో భాగంగా స్థల సేకరణ ప్రతిపాదనలు రెవెన్యూశాఖకు పంపామ న్నారు. ఈ సబ్‌స్టేషన్‌లు ఏర్పాటు చేస్తే లోఓల్టేజి సమస్య 2 రెండు మండలాల్లో దాదాపు ఉండదన్నారు. జగనన్న కాలనిల్లో ఇళ్లు నిర్మించుకొనే లబ్దిదారులకు ఉచితంగా విద్యుత్తు కనెక్షన్‌లు ఇస్తున్నట్లు తెలిపారు. రాజంపేట, రైల్వేకోడూరు లాంటి పట్టణాల్లో లోఓల్టేజి సమస్య ఉన్నదని, అయితే కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లు పెట్టేందుకు ప్రజలు సహకరించడంలేదన్నారు. (మిగతా IVవ పేజీలో)

ప్రతిపక్షాలవి విష ప్రచారాలు

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

రాష్ట్రంలో పరిశ్రమలు రావట్లేదని ప్రతిపక్షాలు విష ప్రచారాలు చేస్తున్నాయని రాష్ట్ర విద్యుత్తు, అటవీ, భూగర్భ గనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండి పడ్డారు. గత ఏడాది దేశంలోనే ఏపీకి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. శని వారం కడప రాష్ట్ర విద్యుత్తు, అటవీ, భూగర్భ గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ కర్నూలు, అనంతపురం, కడపలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరు గుతున్నాయి. మా అభ్యర్థులు శాసనసభ్యులతో కలిసి మేక మై విజయం దిశగా అడుగులు వేసేందుకు సమన్వయ సమావేశాలు నిర్వహించామని పేర్కొన్నారు. ఉద్యోగులకు, పట్టభద్రులకు సంబంధించి అనేక మంచి పనులను సీఎం చేపట్టాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, రాచమల్లు శివప్ర సాద్‌రెడ్డి, రఘురామిరెడ్డి, సుధీర్‌రెడ్డి, డా.సుధా, శ్రీకాంత్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, జడ్పీ ఛైర్మన్ అమర్నాథ్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్సీలు, ఛైర్మన్లు, పార్టీ నాయకు లు పాల్గొన్నారు.

రైతు వేషంలో వెళ్లి ఎరువుల దుకాణం సీజ్

పుల్లంపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఎరువు బస్తాలను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నేరుగా ఎరువుల దుకాణంలోకి వెళ్లి తనిఖీలు చేయకుండా రైతు వే షంలో వెళ్లి ఎరువుల బస్తాలు కొని దుకాణ యజమాని చెప్పి న రేటును ఫోన్‌పే ద్వారా చెల్లించి అధిక ధరల గుట్టును రట్టుచేసి ఆ దుకాణంలో ఉన్న సంబంధిత ఎరువుల బస్తాల ను సీజ్ చేసిన విషయం ఇది. వివరాల్లోకి వెళితే పుల్లంపేట మండలం రెడ్డిపల్లె వద్ద గౌరిశంకర్ ఫర్టిలైజర్స్ దుకాణంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లో రైతుల వేషంలో వెళ్లి యూరియా బస్తాలు కావాలని కొన్నారు. 3 బస్తాలను కొన్న రైతువేషంలో ఉన ్న అధికారులు అధిక ధరలు చెప్పిన సొమ్మును ఫోన్‌పే ద్వారా దుకాణ యజమానికి చెల్లించారు. అయితే ప్రభుత్వం నిర్ణయించిన ధరలకన్నా యూరియాను దుకాణ యజమాని ఎక్కువగా అమ్మడంతో అధికారులు అధి కరేటు అమ్ముతున్న విషయాన్ని బట్టబయలు చేశారు. పుల్లం పేట వ్యవసాయ అధికారి కృష్ణచైతన్య ఆధ్వర్యంలో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ రెడ్డప్ప, అసిస్టెంట్ జియాలజిస్టు శ్రీనివాసులు, కానిస్టేబుల్ నాగేశ్వరరావు, హోంగార్డు యుగంధర్‌లు కలిసి టీమ్‌గా ఏ ర్పడి ఈ తనిఖీలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా షాపులో ఉన్న 120 బస్తాల యూరియాను సీజ్ చేసి నట్లు మండల వ్యవసాయాధికారి కృష్ణచైతన్య పేర్కొన్నారు. అయితే ఒక గౌరిశంకర్ ఎరువుల దుకాణంలోనే కాదు, మిగిలిన అన్ని దుకాణాల్లో కూడ వారి ఇష్టానుసారం అధిక ధరలకు రేట్లు అమ్మడం మండలంలో ఆనవాయితిగా ఉం టున్న విషయాన్ని ఈ టీమ్ నిర్వహించిన దాడులతో బట్టబ యలవుతోంది. మిగిలిన అన్ని షాపుల్లో కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకే షాపు బయట ధరల పట్టికను ఏర్పాటు చేసి ఏరోజుకారోజు ధరలను ప్రభుత్వం నిర్ణయిం చిన మేరకు ప్రజలకు తెలియపరుస్తూ అమ్మకాలు కొనసాగిం చేలా తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు రైతులు పేర్కొంటున్నారు. సచివాలయాల్లో, ఆర్ బికెలలో పనిచేసేవారు కార్యాలయాలకే పరిమితంగా ఉండి వాలంటీర్లపైన నూరు శాతం ఆధారపడుతూ రైతుల వద్దకు రాకుండా బయట జరిగే విషయాలను ఉన్నతాధికారులకు తెలియజెప్పడంలో విఫలం అవ్వడం వల్ల కూడా ఈ విధంగా అధిక ధరలకు అమ్మకాలు జరగడానికి కొంతవరకు నిజ మనేది నగ్నసత్యమని కూడ వారు పేర్కొంటున్నారు. ఇప్ప టికైనా ఆర్‌బికెలకు, సచివాలయాల్లోనే ఉండకుండా బయట ప్రాంతాల్లో కూడా తిరుగుతూ బయట జరిగే విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొస్తే రైతులకు కొంత ఉపశమ నం కలుగుతుందని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

రామసుబ్బారెడ్డి ఎమ్మెల్సీగా ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమం

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల శాసన మండలి వైకాపా అభ్యర్థి, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. తెదేపా బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి రమణయ్య నామినేషన్ చెల్లకపో వడంతో రామసుబ్బారెడ్డి ఎన్నిక లాంచనప్రాయమే అయింది. స్వతంత్ర అభ్యర్థి రమణయ్య ప్రతిపాదించిన ఆరు గురిలో ముగ్గురు తాము అభ్యర్థిని ప్రతిపాదిస్తూ సంతకాలు చేయలేదంటూ రిటర్నింగ్ అధికారికి శుక్రవారం ఉదయం ఫిర్యాదు చేశారు. దీంతో స్వ తంత్ర అభ్యర్థిపై కేసు నమోదు చేసినట్లు ప్రకటించారు. స్వతంత్ర అభ్యర్థి రామసుబ్బా రెడ్డి దాఖలు చేసిన మూడు సెట్ల నామపత్రాలు చెల్లుబాటు అయ్యాయని ప్రకటించడంతో రామసుబ్బారెడ్డి ఏకగ్రీవ ఎన్ని కకు మార్గం సుగమమైంది.

ఓటమి భయంతోనే ఎమ్మెల్సీ అభ్యర్థిని డిస్‌క్వాలీఫై చేసింది

- ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో దిగజా రింది వైసీపీనే అని ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. టీడీపీపై వైసీపీ ఎమ్మెలల్సీ అభ్యర్థి రామసుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ దిగజారి రాజకీయం చేసిందని విమర్శించడం చాలా దారుణమన్నారు. జమ్మ లమడుగులో టీడీపీ అంటే శివారెడ్డి కుటుంబం. శివారెడ్డి అంటే టీడీపీ. పొన్న పురెడ్డి కుటుంబానికి ఎంతో చేసిందని తెలిపారు. చంద్రబాబు హయాంలో మీరు మంత్రిగా పని చేశారు. ఆనాడు టీడీపీ దిగజార లేదా నీకు గుర్తు లేదా అన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మిమ్మల్ని ఏ విధంగా పిలుస్తారో జిల్లా ప్రజలందరిక

కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రశీదు ఇవ్వాలి

– ఏడీఏ నరసింహారెడ్డి

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

మండలంలోని నందిమండలం, వెల్లటూరులో శనివారం ఎరువుల దుకాణాలపై మెరుపు దాడులు చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో ప్రతి డీలర్ రికార్డులు తప్పని సరిగా పాటించాలన్నారు. రికార్డు లేని పక్షంలో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి రైతుకు కొన్న మందులు, ఎరువులకు రశీదు తప్పకుండా ఇవ్వాలన్నారు. అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఏవో బ్లెస్సీ, ఏఈఓ గంగా ప్రసాద్, గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు వేగవంతం చేయాలి

జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

కలికిరి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

మండలాల్లోని గ్రామాల్లో జరుగుతున్న రైతులకు సంబంధించి ఈపంట నమోదు కార్యక్రమాన్ని రైతుల పెండింగ్‌లో ఉన్న ఈకేవైసి నమోదు చేసే కార్యక్రమాలను వ్యవసాయ సిబ్బంది వేగవంతం చేయాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ, వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. శనివారం మండలంలోని మేడికుర్తి, మర్రికుంటపల్లె రైతు బరోసా కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేడికుర్తి పంచాయితీలో జరుగుతున్న ఈ పంట నమోదును ఆమె పరిశీలించారు. అనంతరం మర్రి కుంటపల్లె పంచాయితీ రైతు బరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి రైతులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో వ్యవసాయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. మండలంలో ఈపంట నమోదు, ఈకేవైసి నమోదుకార్యక్రమాలు చేయించడంలో ప్రతి శ్రద్ధ చూపించిన మండల వ్యవసాయ అధికారిణి జి.మమతారెడ్డిని, వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ అభినందించారు. ఈఓ స్ఫూర్తితో వ్యవసాయ సిబ్బంది విధి నిర్వహించాలని ఆమె సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మేడికుర్తి పంచాయితీ వీఏఏ త్రిశూల్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం

కలికిరి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

పీలేరు నియోజకవర్గంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చే జరగనున్న యువగళం పాదయాత్రను టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతం చేద్దామని టిడిపి సీనియర్ నాయకులు పులి సత్యనారాయణరెడ్డి, చింతపర్తి టిడిపి నాయకులు శేషాద్రిరెడ్డి, రామ్ ప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కలికిరిలో వారు విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. త్వరలో పీలేరు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర చేరుకొంటుందని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసేం దుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఓ సైనికుల్లా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే వైసిపి నాయకుల ఆగడాలు మితిమీరిపోయాయన్నారు.

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలి

కురబలకోట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ పిలుపునిచ్చారు. శనివారం అంగళ్ళులో టిడిపి కార్యాలయంలో ఆయన పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మార్చి 3నుంచి 18వ తేది వరకు పీలేరు, మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గంలో చేపట్టే పాదయాత్రలో పార్టీశ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నారా లోకేష్ కుప్పం నుంచి ఇచ్చాపురం వరకు చేపట్టిన ఈ పాదయాత్ర 400రోజులు పాటు నిర్వహించే ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రుద్రాబాలక్రిష్ణ, వెంకటరెడ్డి, సదాశివ, రామచంద్రా రెడ్డి, మోహన్‌రెడ్డి, గడ్డం నరసింహులు, అయూబ్‌బాషా, వెంకట రమణారెడ్డి, లక్ష్మన్న, బొగ్గుభాస్కర్, ముభాకర్ పాల్గొన్నారు.

28లోపు పంట నమోదు చేసుకోవాలి : ఏఓ

గోపవరం,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త;

పంట నమోదు చేసుకొనేందుకు 28 చివరి అవకాశం అని మండల వ్యవసాయాదికారి అరవింద నాయక్ అన్నారు.క్షేత్ర స్థాయి పర్యటనలో శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండల రైతులు రబి సాగుకు సంబందించిన పూర్తి పంట వివరాలను ఈక్రాప్ బుకింగ్ ద్వారా ఈ నెల 28 సాయంత్రానికల్లా నమోదు చేయించుకోవాలన్నారు.ఆ యా గ్రామాల రైతు బరోసా కేద్రాలల్లో పంట సాగును నమోదు చేయించుకోవాలని తెలిపారు.ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని ప్రతి రైతూ సద్వినియోగించుకోవాలన్నారు.

శ్రీగంధం సాగుపై శిక్షణాకార్యక్రమం

పీలేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః

28 వ తేదీ 10 గంటలకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ సైన్సు అండ్ టెక్నాలజీ (ఐడబ్ల్యూ ఎస్‌టీ) బెంగుళూరు వారితో కలిసి శ్రీగంధం సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించం జరుగుతుంది. శాస్త్రవేత్తలు డాక్టర్ సందీప్‌చక్రవర్తి, గిరిబాబు, శ్రీగంధం నర్సరీ యాజమాన్యం సాగులో మెలుకువలు వంటి అంశాలపై రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. సాగులో మెలుకువలు, రైతుల సందేహాలు, సూచనలు ఇస్తారు. కావున రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేవీకే సమన్వయకర్త డాక్టర్ జియస్ పాండురంగ కోరుతున్నారు.

సైనిక్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో శ్రీభువనవిద్యాలయ విద్యార్థులు విజయ దుందుభి..!

పీలేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః

2023-24 సంవత్సరంలో సైనిక్ పాఠశాలలో ప్రవేశానికి ఆల్ ఇండియా సైనిక్ ఎంట్రన్సు ఎగ్జామినేషన్ నిర్వహించిన సైనిక్ ప్రవేశ పరీక్షలో పీలేరు శ్రీభువన విద్యాలయం నుంచి 11 మందిని విద్యార్తులు ప్రతిభ కనపరిచారని కరెస్పాండెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపాల్ గుణలక్ష్మీలు తెలిపారు. శనివారం విడుదలైన ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈసందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను సంస్థ యాజమాన్యం అభినందిస్తూ శుభాకాంక్షలు తలెపారు. విజయస్ఫూర్తిగా తీసుకుని మిగిలిన విద్యార్తులు మునుముందు మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డెప్పరెడ్డి, పద్మావతి, శకుంతల, సుశీలదేవి, సుహాసిని, సల్మా పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

కేవి.పల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః

మండలంలోని వగళ్ల కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థిని తేజస్విికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈవిద్యార్థిని గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం చదువుతుంది. నిరుపేద విద్యార్థి కావడంతో మదనపల్లెకు చెందిన శ్రీసత్యసాయి స్కూల్ కరెస్పాండెంట్ విజయేంద్ర రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు.ఆమొత్తాన్ని ప్రిన్సిపాల్ శ్రావణి విద్యార్థిని ఖాతాకు జమచేశారు.

యువగళం పాదయాత్రకు సంఘీభావం

కురబలకోట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

యువగళం పాదయాత్ర చేపట్టిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు కురబలకోట టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు. శనివారం బాలాజి జిల్లాలో నిర్వహించిన ఈ పాదయాత్రలో వారు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. పాదయాత్రలో రాజంపేట పార్లమెంటరీ బిసి సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, మోహన్‌రెడ్డి, రుద్రా బాలక్రిష్ణ పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు

గోపవరం,జనవరి, 25 ప్రభాతవార్త;

మండలంలోని వల్లెరవారిపల్లెకు శివార్లలో వెలసిన మహిమాణ్విత స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి పాల్గుణ మాస మొదటి శనివారం ఉదయం ప్రత్యేకాభిషేకాలను నిర్వహించారు. ఆలయ పూజారి పెంచలయ్య ఆద్వర్యంలో కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి.వీడియో కాల్ ద్వారా ఇతర ప్రాంతాల భక్తులు స్వామి కార్యక్రమాలను వీక్షించారు. స్వామిని దర్శించు కోవడంతోనే ఏర్పడిన చీడపీడలు నివారించబడుతున్నాయని భక్తులు ఆనందోత్సా హా లను వ్యక్తం చేస్తోన్నారు. అందుబాటులో ఉన్న ఈ స్వామి దగ్గర ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగడం తమకు వరంగా మారిందని భక్తులు వ్యక్తం చేస్తూన్నారు. జి,రాజశేఖర్‌రెడ్డి, ధర్మపత్ని అనసూయ ఆర్థిక సహకారంతో అన్న దానం చేశారు. కార్యక్రమంలో ఎమ్ ఆర్ ఎప్ డీలర్ రమణారెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పీలేరు సర్పంచికి సన్మానం

పీలేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః

పంచాయతీరాజ్‌శాఖ జిల్లా అధ్యక్షులుగా సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషాను మాలమహానాడు ఐక్యవేదిక సభ్యులు శనివారం పంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. పీలేరు గ్రామ పంచాయతీ అభివద్ధి పయనంలో ఏచిన్న సమస్య వచ్చిన తాగునీటి, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధిలైట్ల సమస్యలు వచ్చిన వాటిని సత్వరం పరిష్కరిస్తున్నారని కొనియాడారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అభివద్ధి మండలి కమిటీ సభ్యులు గ్రామ పంచాయతీ సర్పంచిగా, ప్రథమ పౌరులుగా అన్నమయ్య జిల్లా పంచాయతీరాజ్ శాఖాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మాల మహానాడు ఐక్యవేదిక ఆద్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో గుర్రం నారాయణ, రామానుజన్, వెంకటరమణ, రమేష్, విశ్వకాంత్, పురుషోత్తం చిత్తూరు జిల్లా నాయకులు నాగరాజు, రామమోమన్, శ్రీకాంత్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

గురుకుల పాఠశాల ఆకస్మికంగా తనిఖీ

పీలేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః

స్తానిక మదనపల్లె రోడ్డు మార్గంలో ఉన్న గురుకుల పాఠశాలను ఆకస్మికంగా పాఠశాలను సందర్శించడం జరిగిందని పాఠశాలలో ఉన్న విద్యార్తులతో సమస్యల గురించి ఆరాతీశారు. పిల్లలకి విద్యతో పాటు భోజన సౌకర్యాలను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని పిల్లలపై ఎలాంటి దురుసుగా మాట్లాడటం కానీ చేయరాదన్నారు. పిల్లలను ప్రేమానురాగాలతో చూడాలన్నారు. ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్, అధ్యాపకులు విద్యార్తులను బాగా చూసుకోవాలని తెలియజేశారు. కోర్టు ఆవరణలో పరిసర ప్రాంతాలు సరిగా లేవని వాటిని నివత్తి చేఉకోవాలని లేకపోతే తమపై అధికారులకు తెలియజేయడం జరుగుతుందని భోజనం అతి జాగ్రత్తగా విద్యార్తులకు సంబంధించిన మోనూ ప్రకారం తప్పనిసరిగా పెట్టాలని సూచించారు. విద్యార్తులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. వసతి గహాల్లో పిల్లల చదువుకునే స్కూల్ పడుకునే రూము ఒకే దానిలో ఉండటం వచారంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

400 లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం

కలకడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః

మండల పోలీసు స్టేషన్ నందు ఎస్సై తిప్పేస్వామి మాట్లాడుతూ అందిన రహస్య సమాచారం మేరకు సీఐ రాజేంద్ర ఆధ్వర్ యంలో కలకడ, కేవి.పల్లె, గుర్రంకొండ మండలాల ఎస్సైలు, సిబ్బంది కలిసి ఎగువతాండా గ్రామంలో గార్డెన్ అండ్ సెర్చు చేయగా నాటుసారాను తయారు చేయడానికి ఉపయోగపడే 400 లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం చేశామని తెలిపారు.

ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ

పీలేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః

పీలేరు డిపో గ్యారేజీ నందు శనివారం ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించి అత్యధిక ఇంధన పొదుపు సాధించిన ఎం.ఆర్.మూర్తిని సన్మానించి నగదుబహుమతి రూ.500 ఇంధన పొదుపు సాధించిన ద్వితీయ బహుమతి ఎం.డీఎన్.రెడ్డికి రూ.300లు నగదు బహుమతిని డిపో మేనేజరు బండ్ల కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజరు మాట్లాడుతూ ఇంధన పొదుపు ఆవశ్యకత గురించి కార్మికులకు వివరించి ఇంధన పొదుపు అనగా డబ్బు ఆదాచేయడమేనని తెలిపారు. ప్రతి డ్రైవరు రక్షణాత్మక డ్రైవింగ్‌ను అలవర్చుకుని సేఫ్టీ డ్రైవింగ్ చేసి ఎలాంటి ప్రమాదాలు లేకుండా డ్రైవింగ్‌చేసి ఇంధనపొదుపు కూడా సాధించవచ్చునన్నారు. కార్యక్రమం లో హరినాధరెడ్డి, గ్యారేజీ ఇన్‌చార్జి, జనార్ధన్ ఎల్‌హెచ్, కే.ఎన్.రెడ్డి, పీవీ ఆర్‌రెడ్డి, ఆర్టీసీ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్, ఆవుల బాలసుబ్రమణ్యం, స్టోర్ సూపర్ వైజర్ పాల్గొన్నారు.

శ్రీమద్గుండాల మల్లేశ్వరస్వామికి మరుపొంగళ్లు

పీలేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః

జాండ్ల సమీపంలో వెలసిన శ్రీమద్గుండాల మల్లేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి జరిగిన వారం రోజులు తరువాత మరు పొంగళ్లు నిర్వహించడం ఆనవాయతీ. అదే క్రమంలో శనివారం శ్రీమద్గుండాల మల్లేశ్వరస్వామివారిని ఆలయ అర్చ కులు ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మార్ వ్యాక్సిన్‌ను పరిశీలించిన ఉప వైద్యాధికారి

దువ్వూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

దువ్వూరు పీహెచ్‌సీ పరిధిలోని చింతకుంట, గుడిపాడు, చల్లబసాయపల్లె సచివాలయాల పరిధిలో జరుగుతున్న ఎమ్మార్ వ్యాధి నిరోధక టీకాలు, వ్యాక్సిన్ ను జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఖాదర్‌వల్లీ పరిశీలించి ఆరోగ్య సిబ్బందికి, ప్రజలకు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెల నుంచి 12నెలల లోపు చిన్నారులకు మొదటి ఎమ్మార్ టీకా, మరియు 16 నుంచి 24 నెలలోపు 2వ టీకా వేయించాలన్నారు. డ్రాప్ రేట్ పిల్లలకు తెలపాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన టీకాలు తప్పక వేయించా లన్నారు. ఏఎన్ఎం లు, కమ్యూనిటీ హెల్త్ అధికారుల రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి శివరామయ్య, మునిస్వామి, సౌభాగ్యలక్ష్మి, హరిప్రియ, శ్రావణి పాల్గొన్నారు.

ల్యాబ్ సౌకర్యం లేని కళాశాలలను రద్దు చేయాలి

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంటర్ కళాశాలల్లో ప్రాక్టికల్స్ ల్యాబ్ సౌకర్యం లేని ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలను గుర్తించి రద్దు చేయాలని కడప జిల్లా ఆర్ఐవో రమణ రాజుకు ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీసీ కడప విభాగ్ కన్వీనర్ కోడూరు మల్లికార్జున మాట్లాడుతూ ప్రాక్టికల్స్ పేరు చెప్పి అధిక ఫీజులు వసూలు చేశారని అటువంటి కళాశాలలో ప్రాక్టికల్స్ ఏ విధంగా నిర్వహిస్తాయని వారు ప్రశ్నించారు. ప్రాక్టికల్స్‌లో విద్యార్థులకు వసతులు కల్పించాలన్నారు. ల్యాబ్ సౌకర్యాలు లేని కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంకా విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ఫీజులు కడితేనే ప్రాక్టికల్స్ హాల్‌టికెట్లు ఇస్తామని కళాశాలల యాజమాన్యాలు విద్యార్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అటువంటి కళాశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మంజునాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.అశోక్, నిఖిల్ పాల్గొన్నారు.

నారా లోకేష్ నిర్ణయం హర్షణీయం

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజలతో మమేకమై పాద యాత్రను కొనసాగిస్తున్నారు. ఈ పాదయాత్రలో భాగంగా ఆయన టీడీపీ అధికారంలోకి రాగానే ఆర్ఎంపీ, పీఎంపీ సమస్యలపై ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తామని, టీడీపీ మేనిఫెస్టో పెడతామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని రాజంపేట పార్లమెంటు టీడీపీ డా.సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్ అన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చాక తప్పనిసరిగా ఆర్ఎంపీలకు 429 జీవోను పునరుద్ధరించాలని అందరికీ శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్లు అందజేస్తామని లోకేష్ ప్రకటించడం హర్షనీయమన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

మండలంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శని వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు నారాయణ స్వామి, లక్ష్మీ నరసింహస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా అర్చనలు, అభిషేకాలు చేసి ప్రత్యేక పూల అలంకరణ చేసి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో ఒ.నరసింహులు, ఎం.నరసింహరాజు, నాగేంద్రబాబు, వీరయ్య, భక్తులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

దువ్వూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తున్నారని, ఆయన పరిపాలనలో పంటలకు గిట్టు బాటు ధర కల్పిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దజొన్నవరం గ్రామంలో వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బుడ్డశనగ పంట కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పెద్దజొన్నవరం రైతు భరోసా కేంద్రం పరిధిలో శనగ పంట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని క్వింటాళుకు రూ.5335 ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రైతులు పంటను అమ్ముకోవచ్చన్నారు. అక్రమాలకు తావు లేకుండా రైతు ప్రభుత్వంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలో నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ జయ చంద్రా రెడ్డి, వ్యవసాయాధి కారి అమర్ నాథ్‌రెడ్డి, వీఆర్వో రవీంద్ర, వీఏఏ సుప్రియ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక సామాజిక అభివృద్ధి చెందాలి

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

పట్టణంలో కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ఆర్గనైజర్ ఎస్.ఏ.సత్తార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని లైబ్రేరియన్ లక్ష్మీ దేవమ్మ సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలందరికీ కుట్టుమిషన్ శిక్షణా కేంద్రంపై అవగాహన పెంపొందించుకోవాలని, పట్టుదల, ఏకాగ్రత లక్ష్యంగా కుట్టు మిషన్‌పై పూర్తిగా అవగాహన కల్పించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

అడవులు మానవ మనుగడకు ఆవశ్యకం

చిట్వేలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అడవులు వన్యప్రాణులు మానవ మనుగడకు అత్యంత అవసరమని చిట్వేలి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పిల్లలకు అడవి, 'వన్య ప్రాణాల జీవితం.. మానవ జీవితంపై ప్రభావం' అన్న అంశంపై వ్యాసరచన, చిత్రలేఖణం పోటీలు నిర్వహించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల నుంచి 5 మందిని వ్యాసరచన పోటీల నుంచి, 5 మందిని చిత్రలేఖనం పోటీల నుంచి ఎంపిక చేసి జిల్లాకు వారి పేర్లను పంపబడుతుందని అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జయచంద్రశేఖర్, సిఆర్‌పి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

జమ్మలమడుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

పెద్దపసుపుల గ్రామం, గుండ్లకుంట కస్తూర్బా గురుకుల పాఠశాలలను జమ్మలమడుగు జడ్జీ షేక్ బాబా ఫకృద్దీన్, జమ్మలమడుగు రూరల్ సీఐ కొండారెడ్డిలు శనివారం లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్జీ పలు విషయాల గురించి సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనిన్యాయవాదులు పాల్గొన్నారు.

రేపటి నుండి శనగల కొనుగోళ్లు ప్రారంభం

కొండాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నాఫెడ్ ఆధ్వర్యంలో కొండాపురంలో బుడ్డ శనగల కొనుగోలు కేంద్రాన్ని సోమ వారం నుండి ప్రారంభిస్తున్నట్లు మండల తహసీల్దారు శోభన్ బాబు, వ్యవసాయాధికారిణి అరుణలు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన బుడ్డశనగల కనీస మద్దతు ధర రూ.5335తో కొనుగోలు చేస్తాన్నారు. రైతులు తాము పండించిన పంటను సంబంధిత సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో ఈక్రాప్ నమోదు చేయించుకుని మండల పరిధిలోని వెంకటేశ్వర గోడౌన్ వద్దకు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అనారోగ్యంతో విఆర్ఏ మృతి

అట్లూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

మండల పరిధిలోని కమలకూరు గ్రామంలోని విఆర్ఏగా విధులు నిర్వ హిస్తున్న షేక్ అల్లా బకాష్ (59) అనారోగ్యంతో శనివారం మృతిచెందినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. మృతుడు అల్లా బకాష్‌కు భార్య, ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ యజమాని మృతిచెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

బెంగళూరు ఆర్టీసీ సర్వీసుకు నీరాజనాలు

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కొత్తగా ఏర్పడిన రాయచోటి జిల్లా కేంద్రం నుంచి తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్దమండెం, తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్దమండెం, తంబళ్లపల్లె, ములకల చెరువు, పీటీఎం మండలాల మీదుగా బి.కొత్తకోటకు ఆర్టీసీ బస్సు సర్వీసుకు శ్రీకారం చుట్టినట్లు తంబళ్లపల్లె మండల కోఆప్షన్ మెంబర్ జమాల్ బాషా ఆయన సేవా నిరతిని కొనియాడారు. ఈ సందర్భంగా శనివారం ఆయన రాయచోటి నుంచి బెంగళూరు వెళ్లే ఆర్టీసీ టైం టేబుల్‌ను విలేకరులకు ప్రకటించారు. ఉదయం 6 గంటలకు రాయచోటిలో బయలుదేరి గాలివీడు మీదుగా పెద్ద మండెం, తంబళ్లపల్లెకు 8.30కి చేరుతుం దని అక్కడి నుంచి ములకల చెరువు మీదుగా బి.కొత్తకోట వయా హెచ్ క్రాస్ ద్వారా బెంగళూరుకు చేరుతుందని తెలిపారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రజలకు హెచ్ క్రాస్ ఎల్ హంక ద్వారా సౌకర్యంగా ఉంటుందని ఉన్నతాధికారులు పరిశీలించి సర్వీస్ కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

పోగొట్టుకున్న పార్శిల్‌ను కనుగొన్న పోలీసులు

కొండాపుర

వైసిపి ప్రభుత్వంలో భూకబ్జాలు అధికం

మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వంలో నాలుగేళ్ళల్లో భూకబ్జాలు ఎక్కువ అయ్యయని మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం ఆయన సిటిఎం పెద్దచెరువులో జరుగుతున్న భూ అక్రమణలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇసుక, కంకరతో లబ్దిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం చెందినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు సైతం భూ కబ్జాలు నియంత్రిం చడంలో గోరంగా విఫలం చెందారన్నారు. నాడు-నేడు పేరుతో ఇసుక అక్రమంగా రవాణా జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్, నాయకులు షంషీర్, షోఆప్ శ్రీను పాల్గొన్నారు.

నీతులు చెబుతున్న బిజెపి : సిపిఎం

మదనపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

దేశ సంపదను, ప్రజల ఆస్థులను ప్రభుత్వరంగ సంస్థలను ఆదానీ, అంబానీలకు అప్పచెప్పి బిజెపి ప్రభుత్వం నీతులు చెబుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. నిరంతరం దేశ క్షేమం కోసం, కార్మికులు, కర్షకులు, కష్టజీవులు అభ్యున్నతికి కృషి చేస్తూ వారి సహకారంతోనే రాజకీయాలు నడుపుతున్న పార్టీల గురించి మాట్లాడుతే అర్హత కూడా లేదన్నారు. దళితులపై దాడులు చేయించిన వైనం గుర్తు లేదా అని బిజెపి నాయకులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

సిటిఎం చెరువు తవ్వకాలపై విచారణ జరిపించాలి : సిపిఐ

మదనపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

సిటిఎం చెరువులో వేస్తున్న వెంచర్‌పై విచారణ జరిపించాలని సిపిఐ ఆధ్వ ర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం దర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ స్థలం పట్టాభూమి లేక, చెరువు మునగడ, పొరంబోక అని రెవెన్యూ అధికారులు తేల్చాలని డిమాండ్ చేశారు. దీనిపై సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యవర్గసభ్యులు సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి మురళిలు మాట్లాడుతూ స్పిన్నింగ్‌మిల్ ఎదురుగా జర్సీ పాల డైరీ వెనుకభాగానా సిటిఎం చెరువు దాదాపుగా 15ఎకరాలకు పైగా చదును చేస్తున్నారని, చదును చేస్తున్న భూమి చెరువు, లేక కబ్జాభూమా అని విచారణ చేయగా స్థానికులు మాకు పట్టా రెవెన్యూ అధికారులు ఇచ్చినట్లు తెలిపారు. వెంచర్‌పై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ వేసి సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దేవ, తిరుమల, రవి, అరవింద్, శోభ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీ కొని వ్యక్తికి తీవ్ర గాయాలు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

ద్విచక్రవాహనం ఢీ కొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లె పట్టణం లోని నీరుగట్టువారిపల్లెకు చెందిన వెంకటరమణ(50) కూలిపనులు చేస్తుండే వాడు. ఈ క్రమంలో శనివారం పనులకు వెళ్ళేందుకు ఇంటివద్ద రోడ్డు దాటుతుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీ కొంది. ఈ ఘటనలో వెంకటరమణ తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు బాధితుని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా స్పోర్ట్స్ దినోత్సవం

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీచైతన్య బ్రాంచ్‌లో జరిగిన స్పోర్ట్స్ దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ సత్యనారాయణ, ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల పై, వాటి విశిష్టతలను విద్యార్థులకు తెలిపారు. క్రీడలపట్ల పిల్లలకు ఆసక్తి కర మైన అంశాలను పాఠశాల ఏజిఎం శ్రీనివాసులు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, డీన్‌లు, స్పోర్ట్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం

రామసముద్రం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

మండలంలోని ఊలపాడు పంచాయతీ దిన్నిపల్లె గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో శనివారం 10వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ మునస్వామినాయక్, ఎస్ఐ రవీంద్ర బాబు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుంటే ఉన్నతశిఖరాలకు ఎదుగుతారని సూచించారు. ఉన్నత చదువులు చదివి సమాజంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ వార్షికోత్సవ సందర్భంగా నృత్యాలు, పిల్లల ఆటలపోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి హెచ్ఎం నందకుమార్, కెసిపల్లె హెచ్ఎం గోపాల్‌రెడ్డి, పాఠశాల ఛైర్మెన్ గుణశేఖర్, ప్రిన్సిపాల్ మునస్వామి నాయక్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలలో నగదు నమచేస్తూ ప్రజలకు ఆర్థిక కల్పిస్తున్నామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని ఖాదరాబాద్‌లో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకునివెళ్ళి వారికి పథకాలపై అవగాహన కల్పిస్తూ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని బలపరచాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహా రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి, శారిసుభాన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, ఎంపీపీ శేఖర్ యాదవ్, యువ నాయకులు కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, నాటక అకాడమీ డైరెక్టర్ బండారు సూర్యనారాయణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొండా ధన లక్ష్మి, పార్వతి పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చార్టెడ్ అకౌంట్స్ నూతన జిల్లా అధ్యక్షులుగా ఆడిటర్ సీఏ కె.ఖాజా హుసేన్

కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

నగరంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న జిల్లా సీఏ బ్రాంచ్ కార్యాలయంలో ఎస్ఐఆర్‌సీ ఆఫ్ ఐసీఏఐ కడప జిల్లా అధ్యక్షులుగా ఆడిటర్ సి.ఎ.కె.ఖాజా హుసేన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వైస్ ప్రెసిడెంట్‌గా సీఏ చంద్ర శేఖర్, సెక్రటరీగా సీఏ సుజన్‌కుమార్‌రెడ్డి, ట్రెజరర్‌గా సీఏ జనార్ధన్‌రెడ్డి, సికాస ఛైర్మన్‌గా సీఏ సుశాంత్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు ఆడిటర్ సీఏ కె.ఖాజా హుసేన్ మాట్లాడుతూ తమ శాయశక్తులకు మించి కృషి చేస్తానని అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడతామని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

బేపారి మహ్మద్ ఖాన్‌కు ఘన సన్మానం

రాయచోటి ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా మైనార్టీ అధ్యక్షుడు పదవి రావడానికి కృషి చేసిన ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియ జేశారు. బేపారి మహ్మద్ ఖాన్, అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఫయాజుర్ రహమాన్ నివాసంలో మహ్మద్‌ఖాన్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఫాయజుర్ రహమాన్ బేపారి మహ్మద్‌ఖాన్ తలపై తల పాగాతో పాటు దుశ్శాలువాతో సన్మానించి పూలమాలలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. మాసాపేటకు చెందిన వైకాపా నాయకులు సుగవాసి శ్యాంకుమార్, కౌన్సిలర్ ఈశ్వర్ ప్రసాద్, అమీర్‌ఖాన్, జావేద్ సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ శ్రీకాంత్ రెడ్డి వెనువెంట ఉంటూ పార్టీకి విశేష సేవలను అందిస్తూ సమాజ సేవకు ఉప యోగపడే కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న వ్యక్తి బేపారి మహ్మద్ ఖాన్‌కు ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు పదవి రావడం సంతోష దాయకమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సుగవాసి షబ్బీర్, బుజ్జిబాబు, కాంట్రాక్టర్ రియాజ్, దేవేంద్ర (విక్కీ), కొత్తపల్లి ఇంతియాజ్, మల్‌రెడ్డి, ప్రసాద్, అజంతుల్లా, జిలాన్, దర్బార్, హీరా వలీ, జమీల్‌ఖాన్, వేంపల్లె అమీర్‌ఖాన్, జువేద్, అక్బర్, ఆసిఫుల్లా ఖాన్, హబీబుల్లాఖాన్, వెంకట్, కరిముల్లా పాల్గొన్నారు.

90 రోజుల ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏ) దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డీడీయూ-జీకేవై), ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ)వారి సహకారంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఉచిత 90 రోజుల సోలార్ ప్యానెల్ ఇంజినీర్ మరియు సోలార్ ప్యానల్ ప్రాజెక్టు మేనేజర్ నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం. ఈ 90 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమంలో హాజరైన వారికి ఉచిత వసతి, భోజనం ఈ శిక్షణకు కావాల్సిన స్టేషనరీ, యూనిఫాం ఉచితంగా అందజేయడం. శిక్షణానంతరం కేంద్ర ప్రభుత్వ ఈ శిక్షణకు కావాల్సిన స్టేషనరీ యూనిఫారం ఉచితంగా అందజేయడం జరుగుతుంది. శిక్షణా అనం తరం కేంద్ర ప్రభుత్వం వారి సర్టిఫికెట్లను అందజేయబడును. విద్యా అర్హత డిప్లొమా/బీటెక్/బీఈ/ఎంటెక్/ఎంబీఏ,ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్/సివిల్/మెకానికల్) చదివి ఉండా లన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఆసక్తి గల 18 నుంచి 34 సంవత్సరాల వయసు గల వారు తమ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నకలు మరియు నాలుగు కలర్ పాస్ పోర్టు సైజు ఫొటోలతో ఎన్ఏసీ బిల్డింగ్, నగరి గుట్ట, ఔటర్ రింగ్ రోడ్డు, పులివెందులలోని ఎన్ఏసీ శిక్షణ కేంద్రంలో సంప్రదించగలరు. ఇతర వివరాల కొరకు ఈ నెంబర్లను 9000517637 సంప్రదించగలరు.

మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థుల ప్రతిభ

కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

పిల్లలు విద్యార్థి దశ నుంచే మార్షల్ ఆర్ట్స్ అలవరుచుకోవడమే కాకుండా పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం అభినందనీయమని టుటౌన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ హాసం అన్నారు. నగరపాలక సంస్థ ఉర్దూ ఉన్నత పాఠశాలలో శని వారం స్కెస్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో పాల్గొని ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అలీ అక్బర్, షంషేర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి చూపడం మంచి సంస్కృతికి నాంది అన్నారు. వీరిని ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

టీకాలపై జాగ్రత్త వహించండి

డిప్యూటీ డిఎంహెచ్ఓ

ముద్దనూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

తమ పిల్లలకు టీకాలను వేయించడంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, జమ్మల మడుగు డివిజన్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, శాంతికళ పేర్కొన్నారు. శనివారం ముద్దనూరు మండలంలోని ముద్దనూరు2, కొత్తపల్లి, యామారం, గ్రామాలలో నిర్వహించిన, వ్యాధి నిరోధక టీకాల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం లో, టీకాలు వేయించుకోకుండా ఉండే పిల్లలందరినీ గుర్తించి, టీకాలను వేయడం జరుగుతుందన్నారు. తల్లి దండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ పిల్లలకు టీకాలను వేయించడం మరచిపోకూడదన్నారు. టీకాలను వేయడం ద్వారా, పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని దీంతో జబ్బులు రాకుండా ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ కరిష్మా, సిహెచ్ఓ మహదేవ యాదవ్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి వారం... అన్నదానం

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణం లో పది నెలలుగా ప్రతి శనివారం సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. స్థానిక కొర్ర పాడు రోడ్ లోని పాత బస్టాండ్ వద్ద శనివారం నిర్వహించిన అన్న దాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, బలప నూరు శ్రీనివాసులు, మూరబోయిన శ్రీనివాసులు యాదవ్, నాగప్రసాద్, చింతల రాఘవేంద్ర యాదవ్, సీతంపల్లి రమణ, మంగి శివప్రసాద్, నల్లం శంకర్, కొండూరు వెంకట సుబ్బయ్య, గుడిసె హరీష్ ,ఉయ్యాల మధుసూదన్ రెడ్డి, ఆరేటి పల్లె హేమంత్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

రాయల్ రషీద్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు

కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

కడప నగరంలోని మద్రాస్ రోడ్డులో ఉన్న ముస్లిం ఆర్ఫనేజ్‌లోని అనాథ పిల్లలకు సీనియర్ ఫ్రీలాన్స్ ఫొటోగ్రాఫర్ కమ్ జర్నలిస్టు రాయల్ రషీద్ జ్ఞాపకార్థం ఆయన తనయుడు మౌలానా ఎద్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసి డెంట్ రాయల్ షబ్బీర్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వ హించారు. ముస్లిం ఆర్ఫనేజ్‌లోని పిల్లలకు మరియు పాత రిమ్స్‌లో ఉన్న ఆధరణ నిరాశ్రయుల వసతి గృహంలో బ్రెడ్డు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో రాయల్ రషీద్ కుటుంబ సభ్యులు, ముస్లిం ఆర్ఫనేజ్ మేనేజర్ హాజీ ఖాన్, ముస్తాక్, ఆధరణ నిరాశ్రయుల వసతి గృహం మేనేజర్ అనూష పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

కమలాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

కమలాపురం మండలం జంగంపల్లె గ్రామంలో నివాసం ఉంటున్న ఆర్.శివ రామకృష్ణ అనే వ్యక్తి కమలాపురం టౌన్‌కు చెందిన ఓ మహిళను కొద్ది కాలంగా ప్రేమ పేరుతో వెంటబడ్డాడు. వివాహం చేసుకుంటానని చెప్పి మోసం చేయడంతో ఆమె కమలాపురం పోలీసులు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు.

సాయినాథ్‌శర్మ అనుచరుడిపై హత్యకు కుట్ర

- కుట్రను సకాలంలో ఛేదించి భగ్నం చేసిన పోలీసులు

కమలాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

కమలాపురం నీచ రాజకీయ సంస్కృతిని ప్రోత్సహిస్తున్న కుటిల రాజకీయ నాయకులపై తెదేపా నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. కమలాపురం నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ననీచ రాజకీయాల సంస్కృతికి కొందరు నాయకులు చేయూతనందిస్తూ నియోజకవర్గ రాజకీయాన్ని భ్రష్ట పట్టిస్తున్నారని తెదేపా రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మధ్యాహ్నం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కమలాపురంలో కిరాయి హంతకుల ద్వారా హతమార్చే నీచ రాజకీయ సంస్కృతిని కొందరు నాయకులు దగ్గ రుండి ప్రోత్సహించడం సిగ్గుమాలిన చర్యగా ఆయన పేర్కొన్నారు. తన అనుచరుల, కార్యకర్తల జోలికి వస్తే తాము సైతం ప్రతీకారం తీర్చుకోవడానికి వెనకాడమని హెచ్చరించారు. తాము చట్టాన్ని గౌరవిస్తామని మా దృష్టికి వచ్చిన సమాచారాన్ని పోలీసులకు అందించి వారి ద్వారా చట్ట ప్రకారమే తగిన చర్యలు చేపడతామన్నారు. పోలీసులు హత్యా యత్నంపై ముందస్తు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. రైతు సంఘం నాయకుడు కల్లూరు జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయంగా, ధర్మంగా వ్యవహరిస్తున్న తమ పట్ల కిరాయి హంతకుల ద్వారా దాడి చేయాలని ప్రయత్నించడం వారిని కొందరు నాయకులు ప్రోత్సహించడం అసమర్థ చర్య అన్నారు. విలేకరుల సమావేశంలో మండల నాయకులు అండ్లూరు రాజాంరెడ్డి, పెద్దచెప్పలి ఎంపీటీసీ నాగరాజాచారి, మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ, తెదేపా నాయకులు నామాల రాజా, చిరంజీవి, నీరుగంటి రాజా పాల్గొన్నారు.

ఎయిమ్ ఫర్ సేవ 15వ వార్షికోత్సవం

కమలాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

కమలాపురం పట్టణంలో స్థాపించిన ఎయిమ్ ఫర్ సేవ స్వామి దయానంద సేవాశ్రమంలో శనివారం 15వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్వామి స్థైర్యానంద సరస్వతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రాఘవ రావు మాట్లాడుతూ పిల్లలకు క్రమశిక్షణ గురించి ఉదాహరణలతో క్షుణ్ణంగా వివరించారు. రిటైర్డ్ కెనెరా బ్యాంక్ మేనేజర్, లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ తిరుమల రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతమన్నారు. డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వసతి, క్రమ శిక్షణతో కూడిన విద్య అందుతున్నదని ఇక్కడి విద్యార్థులు పదో తరగతి ఉత్తీర్ణులైన తరువాత తమ కళాశాలలో అన్ని ఉచితంగా సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులను పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు పదో తరగతిలో చేర్పించి వారిని సుశిక్షితులైన వారిగా తీర్చిదిద్ది మంచి ఉద్యోగం సంపాదించే అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ పుల్లారెడ్డి, నిఖిల్‌రెడ్డి, వెంకటేష్, రాజారెడ్డి పాల్గొన్నారు.

నేడు ఆధ్యాత్మిక సభ

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

స్థానిక జమాఅతె ఇస్లామి హింద్ కార్యలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు డి.యం. షరీఫ్ మాట్లాడుతు జమాఅతె ఇస్లామి హింద్ సంస్థ స్థాపించి 75సం"లు అవుతుంది అని ఈ సందర్భంగా 26వ తేదీ అనగా రేపు ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్లో గొప్ప ఆధ్యాత్మిక బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి జమాఅత్ బాధ్యులు మరియు స్థానిక ఇస్లామీయ ధార్మిక పండితులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నరని తెలిపారు. కావున పట్టణ ముస్లిం సోదరులు ఈ బహిరంగ సభలో హాజరు కావాలని, స్త్రీల కోరకు ప్రత్యేక ఏర్పాటు కల దని, అందరూ కలసి సభను జయప్రదం చేయాలని కోరారు. కార్య క్రమం లో సభనిర్వహణ కర్త అబ్దుసమద్, కడప జిల్లా అధ్యక్షులు హుసేన్ అహ్మద్, జిలాన్ బాష, రహమతుల్లాహ్, షోహరత్ పాల్గొన్నారు.

కుక్కల నుంచి కాపాడాలని వినతి

ఖాజీపేట ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

పుల్లూరు పంచాయతీలోని సర్వర్‌ఖాన్ పేట గ్రామంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని, వీధుల్లోని చిన్నారులను బయటకు పంపాలన్నా, అంగన్వాడీ పాఠశాలలకు ఒంటరిగా పంపాలన్నా తల్లి దండ్రులు భయంతో వణికి పోతున్నారు. ఇటీవల హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేటలో జరిగినట్లు వీధి కుక్కల దాడిలో నాలుగేళ్ళ బాలుడు చనిపోయిన ఘటనతో వణుకు మొదలైందని కడప పార్లమెంట్ తెదేపా మైనారిటీ జాయింట్ సెక్రటరీ కమలాపురం గౌస్ మోహిద్దీన్ పుల్లూరు గ్రామ పంచాయతీ సెక్రటరీ పి శ్రీనివాసులు కు వినతి పత్రా న్ని ఇచ్చి సమస్యని త్వరగా పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో వీధి కుక్కల సంచారం అధికమైన క్రమంలో తక్షణమే వీధి కుక్కలను బంధించి ఎక్కడైనా దూరంగా వదిలి వేయాలని విజ్ఞప్తి చేసారు ఇంతకు ముందు కూడా చాలా సార్లు వీధి కుక్కల నుండి కాపాడాలని అతనితో పాటు ఇతరులు కూడా విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేదని ఇప్పుడైనా వీధి కుక్కల ద్వారా చిన్నారులను కాపాడాల్సిన అవసరాన్ని గుర్తించి తమ బాధ అర్థము చేసుకోవాలి అని గౌస్ విజ్ఞప్తి చేసారు. సమస్య పరిష్కారం కాకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెలతానని తెలిపారు.

చిన్నారుల టీకాల కార్యక్రమాన్ని పరిశీలించిన అధికారి

పోరుమామిళ్ల రూరల్ ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

బి. కోడూరు మండల కేంద్రమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శనివారం ఐతరం పేట గ్రామ పంచాయతీ పరిధిలోని దంతెల పల్లి గ్రామములో చిన్న పిల్లలకు జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి కె. నాగరాజు, ఖాజా మొహిద్దీన్, ముని రెడ్డి, ప్రసాద్ వారి బృందముతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి గర్భవతి కి, పుట్టిన బిడ్డ మొదులుకొని స్కూల్ గోయింగ్ పిల్లల వరకు, ప్రాణంతకమయిన వ్యాధులు రాకుండా వ్యాది నిరోధక టీకాలు సక్ర మంగా జరుగుతున్నాయా లేదా పర్యవేక్షించి, సిబ్బందికి తగిన సూచన లు, సలహాలు ఇవ్వడం జరిగింది, రికార్డ్స్, అంగన్వాడీ కేంద్రములో గర్భవతులకు, బాలింతలకు, అంగన్వాడీ పిల్లలకు, సక్ర మంగా ఆహా రం ఇస్తున్నారా లేదా అని, గర్భవతులను అడిగి తెలుసు కోవడం జరి గింది. ఆయన వెంట స్థానిక వైద్యాధి కారులు వినీత్ కుమార్ రాజు, డాక్టర్ ఉదయాకిరణ్‌చ గౌతమీ, ఆశా కార్యకర్త లు, గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలు, అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

కుటుంబ సమస్యలపై భర్తతో గొడవపడిన ఓ వివాహిత పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. చౌడేపల్లి మండలం బోయకొండకు చెందిన షాన్‌వాజ్ భార్య సానియా(19)కూలిపనులు చేస్తుండేది. ఈ క్రమంలో శనివారం కుటుంబ సమస్యలపై భర్తతో గొడవపడింది. దీంతో మనస్థాపం చెంది పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబీకులు బాధితురాలిని 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో సామాజిక కవితల పోటీ

**కడప, ఫిబ్రవరి 25,

ఆక్రమణలో పిడబ్ల్యూడి బంగ్లా

ఖాజీపేట ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఖాజీపేట ప్రాంతంలో బ్రిటిష్ కాలం నాటి పిడబ్ల్యుడి బంగ్లా నిర్మించి ఇక్కడనుండి కేసి కెనాల్ కాలువ సంబంధించిన అధికారుల వసతి గృహంగా ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ బంగ్లా ఇప్పుడు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారడంతో పాటు ఆక్రమణకు గురికావడం అధికారులను విస్మయానికి గురిచేసింది. మందుబాబులు కొత్త గా నిర్మించిన బంగ్లా పైన కూడా ఇష్టానుసారంగా రాత్రి సమ యాల్లో మందు బాబులు మద్యం సేవించడంతో పాటు మందు బాటిళ్లను పగల కొట్టడం పరిపాటిగా మారింది. గతంలో ఈ బంగ్లాను 15వ పోలింగ్ బూత్‌గా కొద్దికాలంగా ఎన్నికలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇవ న్నీ ఒక ఎత్తు అయితే పలు కాలేజి బస్సులకు పార్కింగ్ గా మారడంతో పాటు చుట్టుపక్కల వారు ప్రహరీలను ధ్వంసం చేసి ఇష్టానుసారంగా ఆక్రమణ చేశారు. రహదారులను ఏర్పాటు చేసి అక్కడే దారిని ఏర్పాటు చేసుకుని రహదారిగా మార్చారు ఈ విషయంపై గతంలో కొందరు స్థానికుల అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు మాత్రం ఎలాంటి స్పందన లేదు. ఈ విషయంపై కేసీ కెనాల్ అధికారు లను వివరణ అడుగగా ఆ దారిన ఎవరు వెళ్లకుండా తగు చర్యలు తీసుకుంటామని చెప్పి రోజులు గడుస్తున్నా ఫలితం లేదు.

అమ్మవారిశాల అభివృద్ధికి 1,01,117 రూపాయలు విరాళం

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 25

ప్రభాతవార్త :

విరాళం అందజేస్తున్న చీదెళ్ళ వెంకటసుబ్బయ్య కుటుంబ సభ్యులు

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి అమ్మవారిశాల ఆలయ అభివృద్ధితో పాటు ఇటీవల నూతనంగా నిర్మాణం చేపట్టిన ఆర్యవైశ్య వాసవీ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు చీదెళ్ళ వెంకటసుబ్బయ్య కుటుంబ సభ్యులు 1,01,117 రూపాయలు విరాళాన్ని అందజేయనున్నట్లు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, కమిటీ సభ్యులు మాలేపాటి సురేష్ బాబు, సముద్రాల పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద ఆర్యవైశ్యుల జీవనోపాధి కొరకు మైదుకూరు రోడ్‌లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న వాసవీ కాంప్లెక్స్ కొరకు దాతలు ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందజేయడం సంతోషకరం అన్నారు. దాతల సహకారంతో కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డులో నాణ్యతను పాటించాలి

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

తారురోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల, ఉపసర్పంచ్ తోట శివసాయిలు

రైల్వేకోడూరు మండలంలోని రెడ్డివారిపల్లె, కె.సి అగ్రహారం, బయనపల్లె, ఓబనపల్లె, వివికండ్రిక వరకు 5 కోట్లతో తారురోడ్డును వేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శనివారం సాయంత్రం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె, పుల్లంపేట తదతర ప్రాంతాల్లో పిఎంజిఎస్‌వై ద్వా రా కోట్లాది రూపాయల తారురోడ్లను నిర్మిస్తున్నామని, అదేవిధంగా పనుల్లోను, నాణ్యతలోను రాజీలేకుండా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కేంద్రం నుంచి వస్తున్న నిధుల ద్వారా రోడ్డు నిర్మాణాన్ని వేగవంతంగా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి, రాష్ట్ర డైరెక్టర్ సుధాకర్‌రాజు, రమణారెడ్డి,

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

108కు ఫోన్‌చేసినా స్పందించని వైనం

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో మరణించిన తిప్పన మోహన్‌రెడ్డి

రాజంపేట పట్టణం రైల్వే ఫ్లైఓవర్‌బ్రిడ్జిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో తిప్పన మోహన్‌రెడ్డి(50) అనేవ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. పుల్లంపేట మండలం తిప్పాయపల్లెకు చెందిన మోహన్‌రెడ్డి కుమార్తె బెంగుళూరు నుంచి బస్సులో ఇంటికి వస్తుండడంతో పిలుచుకెళ్లేందుకు రాజంపేటకు బయలుదేరాడు. ఫ్లైఓవర్‌బ్రిడ్జిపై రాజంపేట పట్టణంలోకి కోళ్లను తీసుకుస్తున్న లారీ సడన్‌బ్రేక్ వేయడంతో వెనక వస్తున్న మోహన్‌రెడ్డి మోటారుబైకు నుంచి పడిపోయాడు. ఈ ప్రమాదంలో పడిపోయిన మోహన్‌ను ఆసుపత్రికి తరలించేందుకు వెంటవచ్చిన వ్యక్తి ప్రయత్నించినా ప్రయోజనం లేకుండా పోయింది. తెల్లవారుజామున సుమారు 4.50 గంటలకు ప్రమాదం జరుగ్గా 108కు ఫోన్‌చేస్త 5.45కు సంఘటన స్థలానికి 108 వచ్చిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదం జరిగిన కొద్దిసేపటివరకు మాత్రమే మోహన్ కొన ఊపిరితో ఉన్నారని తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు, భార్య ఉన్నారు. మోహన్ మృతితో తిప్పాయపల్లెలో విషాదం నెలకొంది. రాజంపేట అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సైనిక్ స్కూల్‌కు ఎంపికైన మండల వాసి

రామాపురం.ఫిబ్రవరి25 ప్రభాతవార్త

మండలంలోని సరస్వతి పల్లి గ్రామం కస్పాకు చెందిన హరి, ప్రశాంతిల కుమారుడు బసిరెడ్డి వివేక్‌వర్ధన్‌రెడ్డికి అన్నమయ్య జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించినట్లు తల్లిదండ్రులు హరి ప్రశాంతిలు తెలిపారు. శనివారం విడుదల చేసిన సైనిక్ స్కూల్ ఫలితాలులో 300 మార్కులుకు గాను 273 మార్కులు సాధించి వివేక్ వర్ధన్‌రెడ్డి మొదటి ర్యాంక్ సాధించిడం పట్ల విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు సైనిక్ స్కూల్‌కు ఎంపిక కావడానికి సహకరించిన ఉపాధ్యాయులుకు, తోటి స్నేహితులకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజలకు భరోసా కల్పించడమే టిడిపి ముఖ్య ఉద్దేశ్యం

చిన్నమండెం, ఫిబ్రవరి25 ప్రభాతవార్త

రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాలమేరకు రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమం మండలంలోని పొలిమేరపల్లిలో మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ వైసిపి చేస్తున్న అక్రమాలు అరాచకాలను, భూ ఆక్రమణలను, ధరల పెంపులను ప్రజలకు వివరిస్తూ కార్యక్రమాన్ని సాగించారు. ప్రతి గ్రామంలో రాబోయే రోజుల్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యల్ని కష్టాలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. వారికి అండగా ఉంటామని భరోసా కల్పించడం తాము చేస్తున్న ఈ కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, రైతు విభాగ అధ్యక్షుడు చెన్నకృష్ణారెడ్డి, శివయ్య, శ్రీరాములు, వెంకటరమణ, హరినాథరెడ్డి, రమణయ్య, రెడ్డెప్ప, చిన్నర్సుపల్లి గ్రామ అధ్యక్షుడు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులను తమ పిల్లలుగా భావించాలి : రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు

వీరబల్లి.ఫిబ్రవరి25 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా బిసి వసతి గృహంలో పని చేస్తున్న అధికారులు హాస్టల్ విద్యార్థులను తమ పిల్లలుగా భావించి చూసుకోవాలని బిసి వసతి గృహ అధికారుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఆర్ మనోహర్‌రెడ్డి తెలిపారు. అన్నమయ్య జిల్లాలో పని చేస్తున్న వసతి గృహాల అధికారులు సిబ్బందిని సమీక్ష సమావేశం మరియు వంట చేయు సిబ్బందిని శిక్షణా కార్యక్రమాన్ని రాయచోటి బిసి వసతి గృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిబిసిడబ్ల్యు సందప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ సూచనలు మేరకు బోజనాలు పెట్టాలన్నారు. క్రమ శిక్షణతో కూడుకున్న మంచి అలవాట్లు నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎబిసి డబ్ల్యు సరేష్‌బాబు, బి.హరీష్‌బాబు, హెచ్‌డబ్ల్యుఓలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంతోనే సొంతింటి కల సాకారం

-వైస్ ఎంపిపి యదుభూషణ్‌రెడ్డి

గాలివీడు.ఫిబ్రవరి25 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం అవుతోందని వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నా రు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక గుర్రాలమిట్ట వద్ద జగనన్న కాలనీలో నిర్మించిన అంజలి కుమార్ దంపతులు గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలు పెద్దఎత్తున జగ నన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవడం శుభపరిణామన్నారు. జగ నన్న కాలనీల్లో అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి నాయకులు కూరగాయలు సుబ్బారెడ్డి, బండి పశురాం, లక్ష్మయ్య లబ్దిదారులు పాల్గొన్నారు.

రాజంపేట డివిజన్‌లో కరెంటు బకాయిలు రూ.172 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎవరి ఇంటికి సమీపంలో పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నా అభ్యంతరాలు తెలుపుతున్నారని విచారం వ్యక్తం చేశారు. కరెంటేమో బాగా కావాలని అడుగుతారని, అందుకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు మాత్రం ప్రజలు సహకరించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ప్రభుత్వ స్థలాల్లోనే ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అందుకే పట్టణ ప్రాంతాలో లోడు సమస్య అధికమైందన్నారు. దానిని అధికమించేందుకు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ల కెపాసిటి పెంచాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వ్యవసాయ రంగంలో ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోతే వెంటనే రైతులకు పంపుతున్నామని పేర్కొన్నారు. విద్యుత్తు అంతరాయాలపై ప్రజలు 1912 నంబరుకు కాల్ చేస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకొంటామన్నారు. ఆయా సబ్‌స్టేషన్లకు ఫోన్‌చేసినా వెంటనే స్థానిక ఎఇలు స్పందించి చర్యలు తీసుకుంటారన్నారు. ఒంటిమిట్టను శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల కోసం అధనంగా 11 ట్రాన్స్‌పార్మర్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రామాలయం సమీపంలోను, సీతారాముల కళ్యాణవేదిక వద్ద ఎక్కువగా ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు టిటిడి విద్యుత్ విభాగం అధికారులతో సమన్వయం చేసుకొంటూ పనులు చేస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల కోసం 100కెవి 4, 160కెవి 4, 315కెవి 2, 500కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఒకటి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో విద్యుత్తు సమస్యలపై డయల్ యువర్ ఎస్ఇ కార్యక్రమంలో కూడా ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చు అన్నారు.

రాజంపేటలో యువతి బలవన్మరణం

పోలీసులు పక్కంటివారే కారణమని ఆరోపణ

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



రెడ్డమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలిస్తున్న దృశ్యం

రాజంపేట పట్టణం బలిజపల్లెలోని పూసల కాలనిలో నివాసం ఉంటున్న కటారు చిన్నరెడ్డమ్మ(25) సూపర్‌వాస్మల్ తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఇంటికి సమీపంలో 2 రోజుల క్రితం ఓ పందిని చంపి వేయడంపై వివాదం చోటు చేసకొంది. దీనిపై రెడ్డమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పక్కనే ఉన్నవారు ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో కేసులేకుండా రాజీ ప్రయత్నం కూడా జరిగింది. అయితే పోలీసులు రెడ్డమ్మను పరుషపదజాలంతో దూషించినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు. పొరుగింటివారు కూడ దారుణంగా మాట్లాడటంతో భరించలేక తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడిందని తల్లిదండ్రులు ఆరోపించారు. రాజంపేట అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మండలంలో ట్రాఫిక్ అస్తవ్యస్తం

నందలూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ట్రాఫిక్ అస్తవ్యస్థంగా తయారైంది. ప్రతినిత్యం వందల సంఖ్యలో ప్రయాణిస్తున్న ప్రజలకు ఆటో డ్రైవర్ల వల్ల పలురకాల ఇబ్బందులు ఎదురవుతున్న నేపత్యంలో ఎఎస్ఐ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించినా ఫలితం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. స్కూటర్లపై రోడ్డు దాటాలంటే నాన అవస్థలు పడుతున్నారు. లైసెన్సులేని, మైనర్ పిల్లలు డ్రైవింగ్ చేయడమేగాక అతివేగంతో, అధిక లోడుతో పోటీలుపడి నడుపుతుండడంతో ఎక్కడ ప్రమాదాలకు గురవుతామోనని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు చేస్తున్నామని వాపోతున్నారు. ఎవరైనా అడిగితే వారిపై దుర్భాషలాడడం మామూలైపోయింది. పోలీసులు ఉంటే క్రమంగా ఉండే ఆటోలు పోలీసులు లేకపోతే ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ ఆటోలను నిలిపి వచ్చిపోయేవారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికే ఉన్న ఆటోలు చాలక రాజంపేట, మంటపంపల్లె నుంచి వచ్చే ఆటోలతో బస్టాండ్ కూడలి ట్రాఫిక్ అవస్థవ్యస్తంగా తయారైంది. బస్సు వచ్చి ఆగిన వెంటనే దానిచుట్టూ ఆటోలను ఆఎడంతో బస్సు దిగిన ప్రయాణికులు ఎలా వెళ్లాలో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. ఇకనైనా పోలీసు సిబ్బంది ఈ ట్రాఫిక్ సమస్యపై దృష్టి పెడతారో లేదో వేచి చూడాల్సిందే.

మిషన్ అంత్యోదయ సర్వేలో చిట్వేలి మొదటిస్థానం

చిట్వేలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మిషన్ అంత్యోదయ సర్వేలో చిట్వేలి మండలం జిల్లాలోనే మొదటిస్థానంలో ఉందని రాజంపేట డివిజనల్ పంచాయతి అధికారి నాగరాజు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన పంచాయతి కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఒ మాట్లాడుతూ ఇంటి పన్నులు ఈ నెలాఖరుకు 100 శాతం పూర్తి కావాలని ఆదేశించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం, పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కస్తూర్బా బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపిడిఒ మోహన్, పంచాయతి కార్యదర్శులు, డిఇఒలు హాజరయ్యారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

సర్వసభ్య సమావేశంలో మండల నాయకులు

చిట్వేలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

భూ సమస్యలను, పింఛను, సర్టిఫికెట్ల జారీ తదితర అంశాలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని శనివారం ఉదయం ఎంపిపి టంగుటూరి చంద్ర అధ్యక్ష తన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మండల వైసిపి సీనియర్ నాయకులు ఎల్‌పి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రతి పథకం సకాలంలో ప్రజలకు అందాలని, అందించే బాధ్యత అధికారులు వాలంటీర్లదేనని అన్నారు. స్పందన కార్యమ్రానికి వచ్చే ప్రజా సమస్యలకు ప్రాముఖ్యత ఇవ్వాలని వెంటనే పరిష్కరించి అందరికీ న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా సబంధ విషయాల్లో విద్యుత్తుశాఖ వారు నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యుత్తు ఎఇ చలపతిని మందలించారు. ఇకపై ఎలాంటి పొరపాట్లు రాకూడదని అన్నారు. రానున్న వేసవికాలం గుర్తుంచుకొని ఎక్కడా నీటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మోహన్, ఉప ఎంపిపి సుబ్రమణ్యంరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు అన్సర్‌బక్స్, వివిధశాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

అనంతరాజుపేట గ్రామంలో చిరుతపులి సంచారం

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అనంతరాజుపేట పొలాల్లో చిరుతపులి జాడలను పరిశీలిస్తున్న పంజం, అటవీశాఖ అధికారులు

రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట గ్రామ సరిసహద్దుల్లో పంట పొలాల్లో గత రెండు రోజులుగా చిరుతపులి సంచరిస్తున్నదని, ఈ విషయాన్ని స్థానిక రైతులు, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన గ్రామంలోని 2 సచివాలయాలకు, వాలంటీర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి అనంతరాజుపేట పంచాయతి పరిధిలోని ప్రజలు, వ్యవసాయ రైతులు అప్రమత్తంగా ఉండి ఒక్కరే తిరగకుండా ఇద్దరు లేక ముగ్గురు కలిసి తిరగాలని, రాత్రి సమయాల్లో ఎటువంటి పరిస్థితుల్లో బయటకు రావద్దని పంజం సుకుమార్‌రెడ్డి అనంతరాజుపేట ప్రజలకు సూచించారు. ముఖ్యంగా సంబంధిత విషయాన్ని అటవీశాఖ అధజకారులతో ఆయన సమీక్షించి పులి జాడలను పరిశీలించగా తిరుగుతున్నమాట వాస్తవమేనని, అటవీశాఖ అధికారి రఘునాథ్‌రెడ్డి వాస్తవమేనని తెలిపారని పంజం సుకుమార్‌రెడ్డి తెలిపారు. ఇటీవల ప్రాంతంలో నీటి సౌకర్యం అనంతరాజుపేట బాగున్నాయని తెలుసుకొని ఈ ప్రాంతానికి వచ్చి ఉంటుందని సుకుమార్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా ప్రజలు కూడా ఎంతో అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైలు నుండి కింద పడి వృద్ధుడు మృతి

కడప క్రైం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

భాకరాపేట రైల్వేస్టేషన్ సమీపంలో ఓ వృద్ధుడు రైల్లో నుంచి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందినట్లు కడప రైల్వే ఎస్సై రారాజు తెలిపారు. ఆయన వివరాల మేరకు మృతి చెందవిన వ్యక్తికి 60 ఏళ్లు ఉంటాయని ఎక్కడి నుంచి వచ్చింది తెలియదని రైల్వో నుంచి కింద పడి తీవ్ర గాయాలై మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కడప రిమ్స్‌కు తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతుడి సమాచారం తెలిసిన వారు 9440646974కు ఫోన్ చేసి మరింత సమాచారం తెలుసుకోవాలన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

- ఆలస్యంగా వెలుగులోకి- సంఘటనా స్థలంలోనే పోస్టుమార్టం
- రిమ్స్ పీఎస్‌లో కేసు నమోదు

కడప క్రైం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

కడప నగర శివార్లలోని రిమ్స్ పోలీసు స్టేషన్ పరిధిలో రామకృష్ణ నగర్‌లో సద్దల మహేష్(35) అనే వ్యక్తి తాను నివసిస్తున్న ఇంట్లోనే ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్ కొక్కెనికి ఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. ఈ సంఘటన జరిగిన ఆరేడు రోజులు అవుతోందని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహానికి సంఘటనా స్థలంలోనే రిమ్స్‌వైద్య సిబ్బందితో పోస్టుమార్టం చేయించారు. మృతుని తల్లి ఈశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాను గత కొన్ని రోజుల క్రితం కంటి ఆపరేషన్ చేయించుకొని కుమార్తె దగ్గర ఉంటున్నానని తెలిపింది. తన కుమారుడు మహేష్‌గౌడ్‌కు భార్య రాజేశ్వరి, ఇద్దరు సంతానం ఉన్నారన్నారు. గత నెల 30వ తేదీన ఆమె, తన పిల్లలతో తన పుట్టింటికి వెళ్లింది. తన కుమారుడు బేల్దారి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని మద్యానికి బానిసగా మారాడని ఈ క్రమంలోనే ఈ చర్యకు పాల్పడి ఉంటాడని తన ఫిర్యాదులో పేర్కొంది. ఈనెల 19వ తేదీన తనకు కనిపించి వెళ్లాడని మరలా తన దగ్గరకు రాలేదన్నారు. ఎప్పుడైనా బేల్దారి పనికి వేరే ఊళ్లకు వెళ్తే వారం, 10 రోజులకు ఇంటికి వస్తాడని తెలిపారు. ఆ క్రమంలో అతని గురించి తాము పట్టించుకోలేదన్నారు. ఈనెల 24 రాత్రి ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల వారు గమనించి తనకు తెలియజేశారని దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఎస్సై నారాయణ, తమ సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి సహకరించాలి

అధికారులతో చర్చించి పరిశీలిస్తాం : ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి

కడప, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

నగరంలోని రైతు మార్కెట్ వెనుకవైపు ఉన్న అమ్మవారి ఆలయ అభివృద్ధికి సహకరించాలని స్థానికులు కడప రెవెన్యూ డివిజినల్ అధికారి ధర్మచంద్రారెడ్డిని కోరారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో నివశిస్తున్నవారు ఆలయం పురాతనమైనదని గత 60 సంవత్సరాలుగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ జాతరలు జరుపుకుంటున్నామన్నారు. ఆలయం మరమ్మతుల్లో భాగంగా గుడిపైకప్పును వేస్తున్న సమయంలో శుక్రవారం కడప తహసీల్దారు ఆలయం వద్దకు చేరుకొని నిర్మాణ పనులు ఆపివేయాలంటూ స్థానిక నాయకులు పిర్యాదు చేయడం జరిగిందన్నారు. అలాగే ఆలయ మరమ్మతులు చేయాలన్నా, నిర్మాణాలు చేయాలన్నా మా అనుమతి లేకుండా చేయకూడదని తెలిపారు. ఆలయ సమీపంలో రజకులకు దోభిఘాట్ నిర్మించుకునేందుకు 20 సెంట్లు ఉన్నదని అందులో రజకులు వారి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆలయ ప్రాంగణంలోనే మరమ్మతులు చేస్తున్నామని ప్రక్కన ఉన్న స్థలాల్లో నిర్మాణాలు చేయడం లేదని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఆర్డీవో మాట్లాడుతూ తహసీల్దారును జరిగిన విషయాలను తెలుసుకొని న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంబగిరి, నరసింహ, బాలగంగన్న, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి టౌన్.ఫిబ్రవరి25 ప్రభాతవార్త

రాయచోటిలోని వీరభద్ర స్వామి గుడిలో శనివారం రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాంప్రసాద్‌రెడ్డికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వీరభ ద్రస్వామి కులమతాలకు అతీతంగా హిందూ ముస్లిం సోదరులు కలిసి పూజలు నిర వ్హించడం ఆనందదాయమన్నారు.

వైసిపి ప్రభుత్వాన్ని తరిమికొడదాం..

టిడిపి ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం : ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి .ఫిబ్రవరి25 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలలో తరిమికొట్టాలని ప్రజా ప్రభుత్వాన్ని తీసుకురావడానికి ప్రజలు అహర్నిషలు కృషి చేయాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాయచోటి రూరల్ మండలం శిబ్యాల పంచాయతీ కొత్తవాండ్లపల్లి, తురకపల్లి, చౌటపల్లె, వైకుంఠరాచపల్లి, శిబ్యాల కస్పా, రెడ్డివారిపల్లిలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వైసిపి చేస్తున్న అరాచకాలు, అవినీతి అక్రమాలు, ధరలు పెంపు దల తదితర అంశాలను వివరించారు. వైసిపి ప్రభుత్వంలో దారిద్ర్యరేఖకు దిగువునున్న కుటుంబాల జీవన చాలా ఇబ్బందిగా ఉందన్నారు. రోడ్లు వేస